క్లుప్తంగా

జగనన్నతోనే సంక్షేమ పాలన



26వ వార్డులో ప్రచారం చేస్తున్న బుట్టా సాహితి

ఎమ్మిగనూరుటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వైఎస్సార్‌సీపీ నాయకురాలు బుట్టా సాహితి స్పష్టం చేశారు. ఆమె సోమవారం పట్టణంలోని 26వ వార్డు వీవర్స్ కాలనీలో కౌన్సిలర్ నీలకంఠతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగనన్న మంజూరు చేసిన సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని చెప్పారు. టీడీపీ మాటలు నమ్మి మోసపోవద్దని, సంక్షేమ సారథి సీఎం జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. పట్టణాభివృద్ధి కోసం ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బుట్టా రేణుకను గెలిపించాలని కోరారు. నాయకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలోని 4వ వార్డు, ఎన్టీఆర్ కాలనీ బోర్డులో వైఎస్సార్‌సీపీ నాయకురాలు బుట్టా సాహితి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేపట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న విజయాన్ని అడ్డుకోలేరు



ఓటర్లను అభ్యర్థిస్తున్న పి.మురళీమోహన్‌రెడ్డి

కోసిగి: టీడీపీ అధినేత చంద్రబాబు ఎంతమందితో కలిసివచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని అడ్డుకోలేరని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం కోసిగిలోని సిద్దప్ప పాళెం, కొండగాని వీధి, ఊరువాకిలి, పోలీస్‌స్టేషన్‌రోడ్డు, ఒకటవ వార్డు, యల్లమ్మ దేవి మైదానం ప్రాంతంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బెట్టనగౌడ్, ఎంపీపీ ఈరన్న, నాయకులు శ్రీనివాస రెడ్డి, మహంతేష్‌స్వామి, మంగమ్మ, కోసిగయ్య, నరసింహులు, గోవిందు, వీరస్వామి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు వైఎస్ జగనన్న



నందవరంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బుట్టా ప్రతుల్

నందవరం: ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు బుట్టా ప్రతుల్ పిలుపునిచ్చారు. ఆయన సోమవారం నందవరంలోని 2, 3వ వార్డులలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణకకు, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. టీడీపీ గత పాలనకు..ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడాను గమనించాలని కోరారు. టీడీపీ బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు మెంబర్లు బసవప్పగౌడ్, ఆదాము, బుజ్జిబాబు, చాంద్, ఎల్లాగౌడ్, రమేశప్పగౌడ్, దత్తత్రేయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సువర్ణ పాలన



ఆదోనిలో ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆదోని టౌన్: ఈ ఎన్నికల్లో ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై.సాయిప్రసాద్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టణంలోని 1, 2 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు దేవా ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ సుధాకర్, నాయకులు మల్లి, ఆర్.ఎఫ్.నాగరాజ్, రామకృష్ణ, రాముడితో కలిసి ఆయా వార్డుల్లోని ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా సాయిప్రసాద్‌రెడ్డి, ఎంపీగా బీవై. రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని కోరారు. అవినీతి రహిత పాలనను పేదలకు అందిస్తున్న ముఖ్యమంత్రిని మరోమారు గెలిపించుకుందామని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు రాఘవేంద్ర, వెంకటేష్, దానప్ప, రామంజి, ప్రతాప్, చిన్నా, యేసుఫ్, నరసింహులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రచారానికి జన నీరాజనం



ఐరన్‌బండ రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక



గుడేకల్‌లో రోడ్ షోలో పాల్గొన్న జనం

ఎమ్మిగనూరురూరల్/గోనెగండ్ల: మండల పరిధిలోని గుడేకల్ గ్రామంలో సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు సాగిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక రోడ్ షో జనసంద్రాన్ని తలపించింది. వందలాంది మంది రోడ్ షోకు తరలివచ్చారు. ఏపీ వీరశైవ లింగాయతీ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్, సింగిల్ విండో చైర్మన్ వై.పురుషోత్తంగౌడ్, డాక్టర్ గౌడప్ప గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోడ్ షో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సారథ్యంలో రాష్ట్రంలో సువర్ణపాలన సాగుతోందన్నారు. జగనన్న మాటిస్తే ఎన్ని అడ్డంకులు ఎదురైనా నెరవేర్చి తీరతారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల మోసపూరిత వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అమలు సాధ్యం కాని పథకాలతో టీడీపీ మేనిఫెస్టోను విడుదల చేసి ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తోందని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఐదేళ్ల పాలనలో మంచి చేసిన జగనన్నకు మరోసారి అండగా నిలవాలని కోరారు.

సీఎం వైఎస్ జగనన్న పేదల పక్షాన నిలిస్తే.. చంద్రబాబు, పవన్, ఎల్లో మీడియా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పెత్తందారులవైపు ఉన్నాయని బుట్టా రేణుక పేర్కొన్నారు. పెత్తందారులను ఇంటికి పరిమితం చేసి మరోమారు సంక్షేమ ప్రభుత్వాన్ని సాధించుకుందామని పిలుపునిచ్చారు. మండలంలోని ఐరన్‌బండ, ఎన్నెకండ్ల గ్రామాల్లో పార్టీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డితో కలిసి రోడ్ షోలో పాల్గొన్నారు. మహిళలు దారిపొడవునా పూలుచల్లుతూ స్వాగతం పలికారు. అభ్యర్థి బుట్టా రేణుక మాట్లాడుతూ.. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయలేని చంద్రబాబు మరో అవకాశం కోసం నెరవేర్చలేని హామీలతో మభ్యపెడుతున్నాడన్నారు. వలంటీర్ల సేవలను అడ్డుకుని అవ్వాతాతలకు తీరని అన్యాయం చేసిన చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బందెనవాజ్, కాశీరెడ్డి, నరసన్న, ఉపేంద్ర, మునీశ్వర రెడ్డి, వీరారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మురళి నాయుడు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను భారీ మెజార్టీతో గెలిపించాలని వీరశైవ లింగాయతీ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్, సింగిల్ విండో చైర్మన్ పురుషోత్తంగౌడ్, డాక్టర్ గౌడప్పగౌడ్ పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నేరవేర్చలేని నేత చంద్రబాబు అన్నారు. సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బీవై.రామయ్యకు, ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో మండల ఉపాధ్యక్షులు పొలయ్య, సర్పంచ్ మాల నరసమ్మ, ఎంపీటీసీలు రాజు, అయ్యప్ప, నాయకులు బాస్కర్, సుశీలయ్య, నాగేష్ తదితరులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బుట్టా రేణుక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన పెసలదిన్నె టీడీపీ శ్రేణులు

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

ఎమ్మిగనూరుటౌన్: మండల పరిధిలోని పెసలదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ గ్రామ నాయకులు సీతారామిరెడ్డి, కురువ వెంకప్ప ఆధ్వర్యంలో టీడీపీ నాయకులైన ఎ.రాజు, శివ, చాకలి చిన్న పెద్దయ్య, ఏసేబు, రవి, ప్రవీణ్‌తో పాటు 50 మంది వైఎస్సార్‌సీపీలో చేరగా వారికి ఆమె, భర్త బుట్టా శివనీలకంఠ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

35 మంది వలంటీర్ల రాజీనామా

ఆదోని రూరల్: మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న 35 మంది వలంటీర్లు సోమవారం విధులకు రాజీనామా చేశారు. ఈ మేరకు పత్రాలను ఆదోని ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ నాగరాజుకు అందజేశారు. జి.హొసల్లి నుంచి ఒకరు, బైచిగేరి నుంచి ఇద్దరు, నాగలాపురం నుంచి ముగ్గురు, సంతెకూడ్లూరు సచివాలయం-1 నుంచి ఒకరు, సంతెకూడ్లూరు సచివాలయం-2 నుంచి ముగ్గురు, పెసలబండ సచివాయం నుంచి ఇద్దరు, నాగనాథనహళ్లి సచివాలయం నుంచి 13 మంది, ఇస్వీ నుంచి ఇద్దరు, పెద్దతుంబళం-2 నుంచి ఒకరు, విరుపాపురం నుంచి ఒకరు, బసాపురం నుంచి ఆరు మంది రాజీనామా పత్రాలను అందించగా ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపుతామని ఈఓపీఆర్‌డీ తెలిపారు.

కౌతాళం: మండల కేంద్రంలోని సచివాలయం-2 నుంచి ఇద్దరు, సచివాలయం-1 నుంచి ముగ్గురు వలంటీర్లు సోమవారం రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ రఘునాథ్‌గుప్తా తెలిపారు. వీరి రాజీనామా పత్రాలను ఉన్నతాధికారుల దృష్టికి పంపుతామని ఆయన వెల్లడించారు.

హోమ్ ఓటింగ్ ద్వారా 59 ఓట్లు

ఆదోని రూరల్: ఆదోని నియోజకవర్గంలో 59 మంది హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకున్నారని ఆదోని ఆర్వో, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. నియోజకవర్గంలో 66 మంది హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 59 మంది సోమవారం ఓటు వేశారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఐదుగురు మరణించగా ఇద్దరు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఏడు అధికార బృందాలు హోమ్ ఓటింగ్ విధుల్లో పాల్గొన్నట్లు వెల్లడించారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఎమ్మిగనూరులో పోలింగ్ సరళిపై ఆర్‌ఓతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన



ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఉద్యోగులు

ఎమ్మిగనూరుటౌన్: నియోజకవర్గంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకై పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేట్ సెంటర్‌లో 46 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గ పరిధిలో 2371 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో మొదటి రోజు 1092 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయాన్నే ఉద్యోగులు ఫెసిలిటేట్ సెంటర్‌కు చేరుకుని క్యూలో నిల్చొని తమ ఓటు వేశారు. అలాగే హోం ఓటింగ్‌లో భాగంగా మొదటి రోజు 87 మంది ఓటు వేశారు. మండల పరిషత్ సమావేశ భవనంలో ఎమ్మిగనూరు పట్టణం, మండలం, గోనెగండ్ల, నందవరం మండలాల పోస్టల్ బ్యాలెట్ కలిగిన వారితో పాటు ఇతర జిల్లాల వారుండటంతో మొదట ఐదు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఓటర్ల సంఖ్య పెరగడంతో అదనంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మరో బూత్‌ను ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి చిరంజీవితో మాట్లాడి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో సీఐలు మధుసూదన్ రాజు, మోహన్‌రెడ్డి పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సరళిని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పరిశీలించారు. బ్యాలెట్ ఓటింగ్‌పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



ఎమ్మిగనూరులో ఇంటి నుంచి ఓటు వేసిన డాక్టర్ పంపన్న (97)

ఆదోనిలో ఆర్‌ఓ పరిశీలన

ఆదోని సెంట్రల్: ఆదోని-146 అసెంబ్లీ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ఓటింగ్‌ను అధికారులు ప్రశాంత వాతవరణంలో నిర్వహిస్తున్నారు. సోమవారం పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన 5 కేంద్రాలను ఆర్‌ఓ శివనారాయణ శర్మ పరిశీలించారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు, డ్రైవర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్స్, పోలీసులు, ఓటర్ ఎసెన్సియల్ సర్వీస్, అదర్ డిస్ట్రిక్ సంబంధించిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. మొత్తం 1747 మంది ఉద్యోగులు ఫారం-12ను అధికారులకు సమర్పించి దరఖాస్తు చేసుకోగా తొలిరోజు 671 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 58 మంది ఇతర జిల్లాల వారు ఉన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోని వారు 7, 8 తేదీల్లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలో అర్వోకు ఫారం-12ను సమర్పించి ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సీఆర్.శేషయ్య, డీఎస్పీ శివనారాయణస్వామి, తహసీల్దార్ హసీనా సుల్తానా, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆదోనిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్వో శివనారాయణశర్మ

మంత్రాలయం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైంది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 478 పోస్టల్ బ్యాలెట్, 78 హోమ్ ఓటింగ్, 49 అత్యవసర సర్వీసు ఉద్యోగుల ఓటర్లు ఉన్నారు. వీరిలో సోమవారం 226 పోస్టల్ బ్యాలెట్, 41 హోమ్ ఓటింగ్ ఓటర్లు తమ ఓటు వేశారు. ఆర్వో మురళి నేతృత్వంలో ఏర్పాట్లు, పోలింగ్ పర్యవేక్షణ కానిచ్చారు.

ఆదోని గౌరవాన్ని పెంచుదాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోని టౌన్: ఆదోని గౌరవాన్ని పెంచుదాం.. ఓటు అనే ఆయుధంతో పెత్తందారులను తరిమికొడదామని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలు, ప్రజల ఇబ్బందులు, కష్టాలపై అవగాహన లేని కొత్త వ్యక్తులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కుమారుడు సూర్యప్రకాష్‌రెడ్డికే బుద్ధి చెప్పిన ఘనత ఆదోని ప్రజలకు ఉందన్నారు. సోమవారం పట్టణంలోని 34, 36 వార్డుల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. క్రాంతినగర్‌లో అంజనేయస్వామి గుడి సర్కిల్, పాత వసంతటాకీస్ ఏరియాలో ప్రచార రథంపై నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మొన్నటివరకు బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథికి మద్దతిచ్చేందుకు ఒప్పుకోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు నేడు ప్యాకేజీ అందగానే డాక్టర్‌ను గెలిపించాలని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.రెండు నాల్కల ధోరణి టీడీపీ నాయకులకే చెల్లుబాటు అయ్యిందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఆదోనిని మరింతగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఆదోనికి నాడు డిగ్రీ కళాశాల మంజూరైతే ఎమ్మెల్యేగా ఉన్న మీనాక్షినాయుడు ప్యాకేజీ పుచ్చుకుని మరోచోటికి తరలించారని విమర్శించారు. పాత మేనిఫెస్టోను ఎక్కడికి పంపావు చంద్రబాబు, కొత్త మేనిఫెస్టో పేరుతో జనం నెత్తిపై టోపీలు పెడుతున్నావా అంటూ ప్రశ్నించారు. నాయకులు, కౌన్సిలర్లు సందీప్‌రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ నంబర్ నమోదులో పొరపాటు

ఎమ్మిగనూరు టౌన్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పొరపాట్లు జరిగినట్లు ఉపాధ్యాయులు ఫిర్యాదులు చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటైంది. మొత్తం ఓట్లు 2,371 ఓట్లకుగాను సోమవారం 1,092 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్‌లో డిక్లరేషన్ ఫారంపై పోస్టల్ బ్యాలెట్‌పై ఉండే సీరియల్ నెంబర్ వేయాల్సి ఉంది. అయితే ఎలక్ట్రోరల్ ఓటర్ స్లిప్‌పై ఉన్న నెంబర్ నమోదు చేశారని, దీంతో తమ ఓట్లు చెల్లుతాయా లేదోనన్న అనుమానాలను ఓ ఉపాధ్యాయుడు ఆర్‌ఓ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై రిటర్నింగ్ అధికారి చిరంజీవిని వివరణ కోరగా తమ పరిశీలనలో సక్రమంగానే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగిందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేదన్నారు. ఎవరో ఒకరు తప్పుగా నమోదు చేసి ఉండొచ్చన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలి

నందవరం: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని మాజీ సర్పంచ్ రామకోటేశ్వరరెడ్డి, మాజీ ఎల్లెల్సీ డైరక్టర్ గడ్డం లక్ష్మీనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. వారు సోమవారం మండల పరిధిలోని ధర్మపురం, హెచ్.బాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను గెలిపించాలని కోరారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం





కౌతాళంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రహ్లాదచారి, బుడగజంగాల కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

కౌతాళం: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. సోమవారం కౌతాళంతో పాటు ఉరుకుంద, హాల్వి, గుడికంబాలి, నదిచాగి, బాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. మండల కన్వీనర్ ప్రహ్లాదచారి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. కౌతాళంలో వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, నాయకులు దాట్ల సుబ్బారాజు, రాఘవేంద్రరెడ్డి, సర్పంచ్ పాల్‌దినకర్‌లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. అలాగే బైటిగేరి, తలారీగేరి, వివిధ కాలనీల్లో ప్రచారం చేశారు. ఉరుకుంద గ్రామంతో పాటు ఓబుళపురంలో ఈరన్న స్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్ గౌడ్ నాయకులతో ప్రచారం చేశారు. నదిచాగి గ్రామంలోఎంపీటీసీ లింగన్నగౌడ్, ఇన్‌చార్జ్ రామన్నగౌడ్ ప్రచారం చేశారు. గుడికంబాలిలో గ్రామ సర్పంచ్ సిద్దేశ్, హాల్విలో చెన్నప్పధని, బసవప్రభు, రొడూరు, బాపురం, వివిధ గ్రామాల్లో కార్యకర్తలు ప్రచారం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని, అలాగే వై.బాలనాగిరెడ్డిని నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నాయకులు అబ్దుల్‌సమద్, మాజీ ఎంపీటీసీ చౌదరిబసవ, అవతారం, భీమేష్, వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి భోజనం ఏర్పాటు చేయండి

ఆదోని సెంట్రల్: సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి భోజనాలను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాధికారి కె.శామ్యూల్ సూచించారు. ఆయన సోమవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది భోజనాలకు అవసరమైన నిధులను ప్రభుత్వం వంట నిర్వాహకుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. 12వ తేదీన సాయంత్రం పోలింగ్ సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకుంటారని వారికి స్నాక్స్, రాత్రికి భోజనం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 13వ తేదీ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంకాలం స్నాక్స్, టీ వంటివి ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం సరుకులను వినియోగించరాదని సూచించారు. డిప్యూటీ ఈఓ వెంకటరమణారెడ్డి, మండల విద్యాధికారి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ కె.శామ్యూల్

ఎమ్మిగనూరుటౌన్: ఎమ్మిగనూరులోని ఎంఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లోని ఎంఈఓలు, పాఠశాలల వంట ఏజెన్సీ సభ్యులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో డీఈఓ శ్యాముల్ మాట్లాడారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదోని డిప్యూటీ డీఈఓ వెంకటరమణారెడ్డి, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ప్రజా ప్రభుత్వం



చిన్నమార్కెట్ ఏరియాలో ప్రచారం చేస్తున్న మనోజ్‌కుమార్‌రెడ్డి

ఆదోని టౌన్: ప్రజా ప్రభుత్వం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమవుతుందని యువనేత మనోజ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 14, 15 వార్డుల పరిధిలోని ఎమ్మిగనూరు రోడ్డు టర్నింగ్,చిన్నమార్కెట్ ఏరియా, రామదేవాలయం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ అన్నా, అవ్వా, అక్కా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మరోమారు ఎమ్మెల్యేగా సాయిప్రసాద్‌రెడ్డిని గెలిపించుకుందాం.. రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని ఓటర్లకు వివరిస్తూ ముందుకు సాగారు. ప్రతిపక్ష కూటమి అభ్యర్థులు చెప్పే మాయ మాటలను నమ్మవద్దని సూచించారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. జగనన్న ఐదేళ్ల పాలనలో ఆదోనిలో దాదాపు రూ.600 కోట్ల మేర అభివృద్ధి పనులు వివిధ పథకాల ద్వారా జరిగిందని వివరిస్తూ ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

- ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబసభ్యులు విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. కుమార్తె గౌతమిరెడ్డి, మనోవిద్యారెడ్డి, కోడలు హిరణ్మయిరెడ్డి, మహిళలు పెద్ద సంఖ్యలో బి.ఎస్.టాకీస్ ఏరియాలో ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డిని గెలిపించుకుందామని, మరింతగా సంక్షేమ పథకాలు అందుకుందామని వివరిస్తూ ప్రచారం చేశారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలి



రాయచోటిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నందవరం: ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆ పార్టీ నాయకులు నరసింహారెడ్డి, నరహరిరెడ్డి కోరారు. వారు సోమవారం మండల పరిధిలోని రాయచోటి, హెచ్ బాపురం గ్రామాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థికి బీవై రామయ్యకు ఫ్యాన్ గుర్తుకు ఎలా ఓటు వేయాలనే అంశాలపై నమూనా ఈవీఎంల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం జగనన్న 58 నెలల్లో ఎవరూ చేయలేని విధంగా సంక్షేమ పథకాలను పేదలకు అందించారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. గతంలో టీడీపీ పాలనకు.. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు తేడా గమనించి మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగడు, రాముడు, భీరప్ప, రామాంజినీ, ప్రభాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.